మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

జూన్, 2023 సంపుటి 13 , సంచిక 1

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




## ఫిలడెల్ఫియాలో తానా 23వ మహాసభలకు ప్రముఖుల రాక

7వ పేజీలో...




జూన్ 30 నుండి జూలై 2వ తేది వరకు నాటా మహాసభలు 8వ పేజీలో...



తెలంగాణలో ఘనంగా దశాబ్ది సంబురాలు 4వ పేజీలో...




నాట్స్ సంబరాలు...ఆకట్టుకున్న సాంస్కృతిక సంబరాలు 6వ పేజీలో...



భోళాశంకర్... ఆకట్టుకుంటుందా? 13వ పేజీలో...

A PROJECT BY
Dé BLUE OAK CONSTRUCTIONS | P MANGATRAM DEVELOPERS
thetrilight.com

THE TRILIGHT
LUXURY HOMES | KOKAPET | HYDERABAD



ARTIST'S IMPRESSION

BEYOND EXPERIENCE

Rising majestically above the city skyline, The Trilight offers a level of opulence and refinement that is unmatched. With breathtaking views and unparalleled amenities, these majestic towers define luxury living at its finest.

FOR THE FIRST TIME EVER, 3 CLUBHOUSES AT DIFFERENT LEVELS

THE WHITE GLOVES
GROUND - 6TH FLOOR
51,200 Sq. ft. - Indoor & Outdoor Area

UP & ABOVE
14TH - 16TH FLOOR
14,040 Sq. ft. - Indoor & Outdoor Area

THOUSANDS OF STARS
47TH - 48TH FLOOR
34,389 Sq. ft. - Indoor & Outdoor Area

tadglobal.in

THE HIGH POINTS OF THE TRILIGHT

**Two Swimming Pools**
Temp. controlled indoor pool & Infinity pool at Level 47.

**Atrium of Life**
A central courtyard with a waterbody and access to the basements.

**Double-Height Lobbies**
Stylishly designed 22 ft. high lobbies and extra amenities at the ground level.

**Smart Niche Lockers**
Smart niche lockers with digital lock boxes at the entrance of select units.

**Rooftop Tennis Court**
Take your game to new heights on our rooftop tennis courts.

**Vehicle-Free Podium Level**
Expertly planned traffic flow ensuring a vehicle-free podium level.

**Single Loaded Corridors**
Apartments strategically placed side by side on one side of the corridor ensuring utmost privacy.

**Parking Bays with Instrumental Music**
24/7 piped music in all basements making for a seamless approach to your abode.

2,888 Sq. ft. TO 5,777 Sq. ft. Apartment Sizes | 360° View from Central Courtyard | 78% Open Area | 10,111 Sq. ft. 11,333 Sq. ft. FROM 38th - 56th FLOOR Limited Edition Homes | Floor to Ceiling Windows* | TATA TATA PROJECTS P.M.C

*starting from -one feet above the finished floor level up to the beam bottom

Experience Center : Plot 1, Golden Mile, Kokapet, Hyderabad - 500 075, Telangana
Corporate Office : 1st Floor, K.V. Towers, Jubilee Enclave, Hitech City, Hyderabad - 500 081, Telangana

info@thetrilight.com | +91 63 09 03 03 03 | Follow us on: /thetrilight


CREDAI MEMBER | TS RERA RERA NO: P02400005390

# ఆస్ట్రేలియాలో ప్రధాని మోదీ పర్యటన

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు అభిమానులు, భారత సంతతి ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. భారతీయులు ప్రధానికి వినూత్నంగా స్వాగతం పలికారు. మోదీని కలిసేందుకు ఏకంగా ఓ విమానాన్ని బుక్ చేసుకుని ఇతర ప్రాంతాల నుంచి మరీ వచ్చారు. మెల్ బోర్న్ నుంచి అభిమానులు సిడ్నీకి ప్రయాణించారు. తాము ప్రయాణించిన విమానానికి మోదీ ఎయిర్ వేస్ అని పేరుపెట్టుకున్నారు. మోదీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఇండియన్ ఆస్ట్రేలియన్ దయాస్పొరా ఫౌండేషన్ (ఐఏడీఎఫ్) సిడ్నీలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది.

ఆస్ట్రేలియా పర్యటనలో ప్రధాని మోదీ ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించారు. త్వరలో బ్రిస్బేన్‌లో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య విమాన సర్వీసులు కూడా పెంచుతామన్నారు. గత పదేళ్లలో భారత్ సాధించిన పురోగతి, భారతదేశ గొప్పదనాన్ని మోదీ ప్రవాసులకు వివరించారు. భారత ఆర్థికవ్యవస వేగంగా ఎదుగుతోందని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని అంతా కోరుకుంటున్నారని ప్రధాని మోదీ తెలిపారు.

తన పర్యటనలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఇందులో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా వివిధ అంశాలపై చర్చించిన తర్వాత అల్బనీస్ ను మోదీ భారత పర్యటనకు ఆహ్వానించారు. ఈ ఏడాది జరగనున్న క్రికెట్ వరల్డ్ కప్ పోటీలను చూసేందుకు రావాలని పిలిచారు ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ఆస్ట్రేలియాలోని దేవాలయాలపై దాడుల అంశాన్ని



లేవనెత్తారు. "భవిష్యత్తులో ఇలాంటి అంశాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆస్ట్రేలియా ప్రధాని హామీ ఇచ్చారు. సిడ్నీలోని అడ్మిరల్టీ హౌస్‌లో ప్రధాని మోదీకి సెరిమోనియల్ గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. హౌస్‌లోని సందర్శకుల పుస్తకంపై మోదీ సంతకం చేశారు. కాగా, అంతకుముందు ఆస్ట్రేలియాలోని అగ్రశ్రేణి కంపెనీల ప్రతినిధులు, వ్యాపార నేతలతో మోదీ వరుస సమావేశాలు నిర్వహించారు. సాంకేతికతతో పాటు వివిధ రంగాల్లో భారతీయ కంపెనీలతో సహకారం పెంపొందించుకోవాలంటూ వారికి పిలుపునిచ్చారు.

# తెలంగాణలో ఘనంగా దశాబ్ది సంబురాలు






తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది సంబురాలు మిన్నంటాయి. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్థాయినుంచి దేశ రాజధాని వరకూ.. విదేశాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహించిన వేడుకల్లో మంత్రులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానాలు చేసుకొన్న అమరవీరుల త్యాగాలను స్మరించుకొన్నారు. ఈ పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలను గుర్తుచేసుకొన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వేడుకలను ప్రారంభించారు. పలు జిల్లాల్లో కూడా దశాబ్ది వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.

2023 జూన్ 2వ తేదీ నుండి 21 రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలలో ఆటపాటలు, కవి సమ్మేళనాలు, అష్టావధానాలు, సంగీత విభావరి, సినిమా, జానపద కళాకారులతో ప్రదర్శనలు, సంగీత, నృత్యం, జానపద, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జూన్ 22న అమరుల సంస్మరణతో ముగుస్తాయి.

హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సిఎం కెసిఆర్ జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు నివాళులు అర్పించారు. ఒకసారి పోరాట చరిత్ర, అభివృద్ధి ప్రస్తానాన్ని తలచుకుందామని, భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందామన్నారు. 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభసందర్భంలో ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. మనం స్వప్నించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దశాబ్ది ముంగిట నిలిచిన ఉజ్వల సందర్భంలో 60 ఏండ్ల పోరాట చరిత్రనీ, పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్నీ ఘనంగా తలుచుకుందాం. భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందాం. ప్రజల అభీష్టానికి భిన్నంగా తెలంగాణను ఆంధ్రాప్రాంతంతో కలిపి 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజలు తమ అసమ్మతిని నిరంతరం తెలియజేస్తూనే వచ్చారు. 1969లో ఎగిసిపడిన తెలంగాణ ఉద్యమం రక్తసిక్తమైంది, దారుణమైన అణచివేతకు గురైంది. 1971 లో జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ డిమాండ్ కు మద్దతుగా ప్రజాతీర్పు వెలువడినప్పటికీ.. దానిని ఆనాటి కేంద్ర ప్రభుత్వం గౌరవించలేదు. ఫలితంగా తెలంగాణ సమాజంలో నాడు తీవ్ర నిరాశా నిస్పృహలు ఆవరించాయి. ఉద్యమాన్ని రగిలించేందుకు కొన్ని ప్రయత్నాలు జరిగినా.. నాయకత్వం మీద విశ్వాసం కలగకపోవడంవల్ల, సమైక్య పాలకుల కుట్రల వల్ల ఆ ప్రయత్నాలు ఫలించలేదు. 2001 వరకూ తెలంగాణలో నీరవ నిశ్శబ్దం రాజ్యమేలింది. 'ఇంకెక్కడి తెలంగాణ' అనే నిర్వేదం జనంలో అలుముకున్నది. ఆ నిర్వేదాన్ని, నిస్పృహని బద్దలు కొడుతూ 2001లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రాత్మక పాత్ర నాకు లభించినందుకు నా జీవితం ధన్యమైంది. రాష్ట్ర పథకాల పట్ల దేశమంతటా ఆదరణ కనిపిస్తోందని తెలంగాణ కెసిఆర్ అన్నారు. "సంక్షేమంలో రాష్ట్రం స్వర్ణ యుగాన్ని ఆవిష్కరించింది. సంపద పెంచుదాం, ప్రజలకు పంచుదాం అనేదే మా నినాదం. తాగునీటి కష్టాలకు మిషన్ భగీరథ చరమగీతం పాడింది. మన పల్లెలకు జాతీయస్థాయి అవార్డులు వస్తున్నాయి. దశాబ్ది వేడుకల వేళ పోడు భూములకు పట్టాలు ఇస్తాం. పోడు భూములకూ రైతుబంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటాం. నిన్నటి ఉద్యమ తెలంగాణ.. నేడు ఉజ్వల తెలంగాణ.." అని కెసిఆర్ వ్యాఖ్యానించారు.

# కేటీఆర్ విదేశీ పర్యటనతో తెలంగాణకు పెట్టుబడులెన్నో

అమెరికా, యుకెలోనూ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు ఇటీవల జరిపిన పర్యటన వల్ల తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయి. అనేక అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలతో కేటీఆర్ సమావేశమవుతూ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ వారితో ఆమోదముద్ర వేసుకున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు కంపెనీలు తమ విస్తరణ ప్రణాళికలను ఈ పర్యటనలో



ప్రకటించాయి. రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై కంపెనీల ప్రతినిధులకు కేటీఆర్ వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. దాంతో పలు కంపెనీలు తెలంగాణలో తమ కార్యాలయాల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. యుకె, యుఎస్ఎలో ఆయన జరిపిన పర్యటన కారణంగా తెలంగాణకు పెట్టుబడులు విస్తృతంగా వచ్చాయి. కేటీఆర్ రెండు






వారాల పర్యటనలోనూ బిజీ బిజీగా గడిపారు. యూకే, యూఎస్ లలో పర్యటించిన కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యాపార అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడంలో, వేలాది మందికి ఉద్యోగాలు కల్పించడంలో చేసిన కృషి నిరుపమానమైనది. ఇంతకు మూడు రెట్లు పరోక్షంగా ఉపాధి లభించేలా పాటుపడ్డారు. మంత్రి కేటీఆర్ తన రెండు వారాల పర్యటనలో వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో బిజీగా గడిపారు.




యూకే పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ లండన్ లో పర్యటించారు. యూఎస్ లో న్యూయార్క్, వాషింగ్టన్ డిసి, హ్యూస్టన్, హెండర్సన్, బోస్టన్‌లలో పర్యటించిన కేటీఆర్ అక్కడ దిగ్గజసంస్థలతో భేటీ అయ్యారు. వివిధ రంగాలకు సంబంధించిన వ్యాపారవేత్తలతో భేటీ అయిన ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఐటి,ఐటీఈఎస్, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్, ఏరోస్పేస్, మెడికల్ డివైసెస్, ఇన్నోవేషన్, డేటా సెంటర్స్, ఆటోమోటివ్ అండ్ ఈవీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, భీమా తదితర రంగాలనుంచి పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారు. రెండు ప్రపంచ సదస్సులలోనూ తెలంగాణ ఘనకీర్తిని చాటిన కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాలను భారత ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని చెప్పి తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. అంతేకాదు ఎన్విరాన్మెంటల్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్ లో పాల్గొని కాళేశ్వరం మరియు మిషన్ భగీరథ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణా విజయాలను వివరించారు. తొమ్మిదేళ్లలోనే ప్రగతి పథంలో దూసుకుపోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపించాయి. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అయ్యేందుకు సంతోషంగా ముందుకువచ్చాయి. మంత్రి కేటీఆర్ తో సమావేశాల తరువాత తెలంగాణలో తమ పెట్టుబడి, విస్తరణ ప్రణాళికలను ప్రకటించాయి.

రెండు ప్రపంచ సదస్సుల్లో ప్రసంగించి తెలంగాణ రాష్ట్ర ప్రగతి, ఇక్కడి వ్యాపార అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పారు. 'ఐడియాస్ ఫర్ ఇండియా' అంశంపై లండన్‌లో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి కేటీఆర్.. తెలంగాణ చేపట్టిన వివిధ పథకాల గురించి వివరించారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో అమెరికాలోని నెవాడా రాష్ట్రం హెండర్సన్‌లో నిర్వహించిన ఎన్విరాన్‌మెంటల్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్‌లో పాల్గొని కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల విజయగాథను వివరించారు. లండన్‌లో భారత హైకమిషనర్ ఏర్పాటుచేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ, గత తొమ్మిదేండ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని తెలియజేశారు. ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి, ప్రగతిశీల పారిశ్రామిక విధానాలు, హైదరాబాద్‌లోని ఆవిష్కరణల ఎకోసిస్టం గురించి వివరించారు. న్యూయార్క్‌లో ఇండియన్ కాన్సులేట్ జనరల్, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌లో తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానమని, భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే కంపెనీలకు తెలంగాణ గేట్‌వేగా మారిందని తెలిపారు. ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రంగంపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, గత తొమ్మిదేండ్లలో ఈ రంగంలో తెలంగాణ గణనీయ వృద్ధిని నమోదు చేసిందని చెప్పారు. అమెరికన్ హెల్త్ అసోసియేషన్ (ఏహెచ్ఏ), సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్) నిర్వహించిన సదస్సుల్లోనూ పాల్గొని విద్య, వైద్య రంగాల్లో తెలంగాణ సాధించిన విజయాలను వివరించారు. రెండు వారాల యూఎస్, యూకే పర్యటనల వల్ల తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని మంత్రి కేటీఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది సీఎం కేసీఆర్ దార్శనిక నాయకత్వంలో సాధించిన ప్రగతికి నిదర్శనమని అన్నారు. 2015లో తన అమెరికా పర్యటన జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ, నాడు ఉన్న ఉత్సాహమే ఇప్పటికీ కొనసాగుతున్నదని, కంపెనీలు సైతం అంతే ఉత్సాహంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొస్తున్నాయని చెప్పారు. ఈ విషయమై ట్విట్టర్‌లో స్పందిస్తూ.. తన విదేశీ పర్యటన ద్వారా ఒక్కో ప్రత్యక్ష ఉద్యోగం, దానికి అనుబంధంగా 3, 4 పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. నల్లగొండ, కరీంనగర్ సహా ఇతర ద్వితీయ శ్రేణి నగరాలు కూడా పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. తమ పర్యటన విజయవంతానికి కృషి చేసిన ప్రవాస భారతీయులు, వివిధ కంపెనీల ప్రతనిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# హామీలు నెరవేర్చిన జగన్




ఏపి ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విషయంలో జగన్.. ఇచ్చిన హామీకి మించి చేశారనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ కీలక భేటీలో జగన్ సర్కార్ ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో శాశ్వత కాంట్రాక్టు సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగా... కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) స్థానంలో... ఉద్యోగులకు మరింత మెరుగైన పెన్షన్ అందించేలా గ్యారెంటీ పెన్షన్ స్కీం (జీపీఎస్)ను రూపొందించింది. దీనిద్వారా ఉద్యోగ విరమణ అనంతరం మరింత ఆర్థిక భద్రత చేకూరనుంది. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ ఉద్యోగులు. ప్రస్తుత సీపీఎస్ విధానం 01-09-2004 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి మాత్రమే వర్తిస్తుంది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ లో 10 శాతం జీతాన్ని పెన్షన్ ఫండ్ కు బదిలీ చేస్తుండగా.. అంతే మొత్తాన్ని ప్రభుత్వం జమ చేస్తోంది. ఈ సమయంలో... ఉద్యోగ విరమణ తర్వాత కార్పస్ లో 60 శాతాన్ని ఉద్యోగి తీసుకుని.. మిగిలిన 40 శాతం సొమ్మును యాన్యుటీ పెన్షన్ స్కీంలో పెట్టుబడిగా పెట్టాల్సి ఉంది. మార్కెట్ ఒడిదుడుకులకు లోబడి జరిగే వ్యవహారం కావడంతో... బేసిక్ శాలరీలో 20.3 శాతమే మాత్రమే పెన్షన్ గా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే తాజాగా జగన్ సర్కార్ తీసుకొచ్చిన జీపీఎస్ లో కూడా సీపీఎస్లో చెల్లించినట్లే ఉద్యోగి 10 శాతం పెన్షన్ వాటాగా చెల్లిస్తే ప్రభుత్వం కూడా అంతే కడుతుంది. అయితే... ఉద్యోగ విరమణ సమయంలో చివరి జీతంలో బేసిక్ లో 50 శాతం పెన్షన్ గా అందుతుంది. దీంతో... ఇది నిజంగా ఉద్యోగులకు అద్భుతమైన విషయమనే కామెంట్లు వెలువడుతున్నాయి. అంటే రిటైర్ అయిన వ్యక్తి చివరి నెలబేసిక్ జీతం రూ.1 లక్ష ఉంటే.. అందులో రూ.50వేలు పెన్షన్ గా వస్తుందన్నమాట. దీనికి తోడు ఏడాదికి రెండు డీఆర్ లతో కలుపుకుని ఇది ప్రతిఏటా పెరుగుతూ ఉంటుంది. ఉదాహరణకు... 62 సంవత్సరాలకు రిటైర్ అయ్యే వ్యక్తి మరో ఇరవై ఏళ్ల తర్వాత అంటే.. రిటైర్ అయిన ఆ ఉద్యోగికి 82 ఏళ్లు వచ్చేసరికి జీపీఎస్ ద్వారా పెన్షన్ రూ.110000 కి చేరుతుంది. ఫలితంగా రిటైర్ అయిన ఉద్యోగి జీవన ప్రమాణాలు కాపాడబటమే కాకుండా... ఇప్పటితో పోలిస్తే మరింత మెరుగుపడనున్నాయి. జగన్ సర్కార్ తీసుకున్న ఈ జీపీఎస్ నిర్ణయం వల్ల 2070 నాటికి వల్ల రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వ్యయం క్రమంగా పెరుగుతూ రూ.133506 కోట్లకు చేరుకుంటుంది. ఇందులో రూ.119520 కోట్లు ప్రభుత్వమే బడ్జెట్ నుంచి భరించాల్సి వస్తుంది. అయినా కూడా... జగన్ సర్కార్ వెనుకాడ లేదు! రిటైర్ అయిన తర్వాత... జీవితంలో కీలక సమయం ప్రభుత్వం తరుపున ప్రజలకు సేవ చేసినవారికి మెరుగైన

# ఎగుమతులను ప్రోత్సహిస్తున్న ఏపి ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకొచ్చిన సంస్కరణలు, కల్పించిన మార్కెటింగ్ సౌకర్యాల ఫలితంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. ఏటా సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరుగుతున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహంతో రికార్డు స్థాయి ఎగుమతులు నమోదవడం సంతోషదాయకమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆహార ఉత్పత్తుల్లో రికార్డు స్థాయిలో ఎగుమతులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్కరణలు.. పెద్ద ఎత్తున కల్పిస్తున్న మార్కెటింగ్ సౌకర్యాలు సత్ఫ?లి?తాలిస్తున్నాయి. ఆహార ఉత్పత్తుల ఎగుమతుల విలువ 2018-19లో రూ.8,929 కోట్లు ఉండగా 2022-23లో ఈ మొత్తం రూ.22,761.99 కోట్లకు చేరింది. అంటే నాలుగేళ్లలోనే రెండున్నర రెట్లు పెరిగింది. 2021-22లో జరిగిన ఎగుమతుల విలువతో పోలిస్తే 2022-23లో రూ.2,860 కోట్ల విలువైన ఆహార ఉత్పత్తులు అధికంగా ఎగుమతయ్యాయి. ఇక జాతీయ స్థాయిలో 2022-23లో రూ.2.21 లక్షల కోట్ల విలువైన 4.45 కోట్ల టన్నుల ఉత్పత్తులను ఎగుమతి చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి రూ.24,826 కోట్ల విలువైన 80.86 లక్షల టన్నులు ఎగుమతయ్యాయి. వాటిలో ఒక్క మన రాష్ట్రం నుంచే రూ.22,762 కోట్ల విలువైన 79.25 లక్షల టన్నుల ఉత్పత్తులు ఉండటం విశేషం. తెలంగాణ నుంచి కేవలం రూ.2,064 కోట్ల విలువైన 1.61 లక్షల టన్నుల ఉత్పత్తులు మాత్రమే ఉన్నాయి. ముఖ్యంగా ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రికార్డులు తిరగరాస్తోందని వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎపెడా) చెబుతోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గరిష్టంగా ఒక ఏడాదిలో జరిగిన ఎగుమతులను 2022%--%23లో తొలి అర్ధ సంవత్సరంలోనే వైఎస్ జగన్ ప్రభుత్వం అధిగమించడం విశేషం. చరిత్రలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎగుమతులు జరగలేదని చెబుతున్నారు. పురుగు మందుల అవశేషాల్లేని వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తే లక్ష్యంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి గ్యాప్ సర్టిఫికేషన్ జారీ చేయనున్నందున 2023-24లో కోటి లక్షల టన్నులకు పైగా ఎగుమతులు



జరిగే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

రాష్ట్రం నుంచి ప్రధానంగా నాన్ బాస్మతి రైస్, మొక్కజొన్న, జీడిపప్పు, బెల్లం, అపరాలు, శుద్ధి చేసిన పండ్లు, పండ్ల రసాలు, కూరగాయలు పెద్ద ఎత్తున ఎగుమతవుతున్నాయి. మొత్తం ఎగుమతుల్లో సింహభాగం నాన్ బాస్మతి రకం బియ్యమే. 2018-19లో రూ.7,324 కోట్ల విలువైన 29.22 లక్షల టన్నులు నాన్ బాస్మతి రైస్ ఎగుమతి అయితే.. 2022-23కు వచ్చేసరికి రూ.18,693 కోట్ల విలువైన 67.32 లక్షల టన్నులు ఎగుమతి అయ్యాయి. నాన్ బాస్మతి రైస్ తర్వాత మొక్కజొన్న 2018-19లో రూ.130.77 కోట్ల విలువైన 91,626 టన్నులు ఎగుమతి కాగా, 2022-23లో ఏకంగా రూ.1,845.73 కోట్ల విలువైన 7.24 లక్షల టన్నులు ఎగుమతి అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సాహం, గ్రామస్థాయిలో కల్పించిన సౌకర్యాలతో గత నాలుగు సీజన్లలో వ్యవసాయ విస్తీర్ణంతోపాటు నాణ్యమైన దిగుబడులు పెరిగాయి.

**మహా సిటీ**

RNI APTEL/2010/34498

Voume:13 June : 2023 Issue: 1

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# నాట్స్ సంబరాలు...ఆకట్టుకున్న సాంస్కృతిక సంబరాలు



న్యూజెర్సీలోని ఎడిసన్ నగరంలో మూడురోజుల పాటు నిర్వహించిన 7వ అమెరికా తెలుగు సంబరాలు మే 26 బాంక్వెట్ డిన్నర్ తో గ్రాండ్‌గా మొదలయ్యాయి. ఆరోజు సాయంత్రం సుమారు 5 గంటలకు నాట్స్ సభ్యులు, స్థానిక తెలుగువారు, ఇండియా నుంచి వచ్చిన అతిథుల రాకతో వేదిక ప్రాంగణం శోభాయమానంగా తయారయ్యింది. కార్యక్రమా లన్నీ అంగరంగ వైభవంగా జరిగాయి. న్యూజెర్సి కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పొజిషన్ సెంటర్‌లో మే 26 నుంచి 28 వరకు ఈ సంబరాలు జరిగాయి. ముందుగా రిజిస్ట్రేషన్ మరియు తేనీటి విందు తరువాత మె-యిన్ స్టేజీపై జ్యోతి ప్రజ్వలనతో నాట్స్ 7వ అమెరికా తెలుగు సంబరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.నాట్స్ కార్యవర్గ మరియు బోర్డు సభ్యులను వేదికమీదికి ఆహ్వానించి నాట్స్ సావనీర్ ని పెద్దల చేతులమీదుగా విడుదల చేశారు.

అనంతరం నాట్స్ గత అధ్యక్షులు శేఖర్ అన్నే మరియు ప్రస్తుత అధ్యక్షులు బాపయ్య చౌదరి (బాపు) నూతి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాట్స్ చేసిన మరియు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను వారు తెలియజేశారు.

బాంక్వెట్ విందు సమావేశాల్లో వివిధ రంగాలలో



సేవలందించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగంలో డా. శైలజ ముసునూరికి, ఔట్ స్టాండింగ్ యూత్ ఆచీవ్‌మెంట్ అవార్డును నిహాల్ తమ్మనకి, కమ్యూనిటీ సర్వీస్ అవార్డును బాలాజీ ప్రకాశ్ రావుకు, ప్రొఫెషనల్ ఎక్సెలెన్స్ అవార్డు డా. బాలదేవిశెట్టికి, శ్రీమతి సత్యవతి పోచిరాజుకు లిటరరీ ఎక్సెలెన్స్ అవార్డును అందించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలు సాహిత్య వింజమూరి మరియు మధు నెక్కంటి తమ వాక్చాతుర్యంతో అందరినీ కట్టిపడేసేలా నిర్వహించారు. విందు భోజనం అందరికీ సరిపడా చక్కగా ఏర్పాట్లు చేశారు.

తొలిరోజు బాంక్వెట్ విందులో హైలైట్‌గా హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చిన ఎలీజియం బ్యాండ్ వారి లైవ్ మ్యూజికల్ కాన్సర్ట్ నిలిచింది. వారు పాడిన పాటలకు, మ్యూజిక్‌కు నాట్స్ నాయకులు మరియు ఆహ్వానితులు సైతం కాలు కదిపి కొన్ని పాటలకు చిందులు వేశారు.

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, సినీ ప్రముఖులు సాయికుమార్, కోదండరామిరెడ్డి. బి.గోపాల్, ఆలీ, మెలోడీ బ్రహ్మ మణిశర్మ, ప్రముఖ దర్శకులు బీవీఎస్ రవి, సినీ దర్శకులు గోపిచంద్ మలినేని, బిగ్ బాస్ ఆర్టిస్టులు హిమజ, శివజ్యోతి పాల్గొన్నవారిలో ఉన్నారు. అలాగే జోర్దార్ సుజాత,






జబర్థస్త్ రాకేశ్, ముక్కు అవినాశ్, ప్రముఖ నటులు కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి, నందమూరి సుహాసిని, సత్య మాస్టర్, ప్రముఖ నటులు కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి, నందమూరి సుహాసినిలతోపాటు ఇంకా పలువురు నటీనటులు కూడా పాల్గొన్నారు. తానా, ఆటా, మాటా, నాటా తదితర ప్రవాస తెలుగు సంఘుల ప్రతినిధులు పాల్గొని తమ సందేశాన్ని వినిపించారు.



# ఫిలడెల్ఫియాలో తానా 23వ మహాసభలకు ప్రముఖుల రాక

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా నిర్వహించనున్నది. జూలై 7,8,9 తేదీల్లో జరిగే ఈ మహాసభల్లో పాల్గొనేందుకు, రాజకీయ, సినీరంగ ప్రముఖులతోపాటు సాహితీవేత్తలు, కవులు, ఇతర కళాకారులు, పారిశ్రామికవేత్తలు, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరవుతున్నారు.

**తానా మహాసభలకు చంద్రబాబుకు ఆహ్వానం**



ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూల్కై 7 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడును తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి ఆహ్వానించారు. ఈ మేరకు వారు తానా ఆహ్వానపత్రాన్ని చంద్రబాబు నాయుడుకు అందజేశారు. అమెరికాలో ఎంతోమంది అభిమానులను కలిగి ఉన్న చంద్రబాబు నాయుడు రాక తానా మహాసభలకు మరింత ఆకర్షణను కలిగిస్తుందని వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



**తానా మహాసభలకు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ గారికి ఆహ్వానం**

భారతదేశ అత్యున్నత న్యాయస్థాన విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ నూతలపాటి వెంకట రమణ గారిని మహాసభలకు రావాల్సిందిగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, కాన్ఫరెన్స్ కన్వీనర్ రవి పొట్లూరి ఆహ్వానించారు. తానాతో ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. తానా మహాసభలకు ఆయన రాక మరింత శోభను తీసుకువస్తుందని నిర్వాహకులు అంటున్నారు.

**తానా మహాసభలకు నందమూరి బాలయ్య**

యువరత్న బాలకృష్ణ అమెరికాలోని అశేష ప్రేక్షకాభిమానులను మరోసారి పలకరించేందుకు స్వయంగా అమెరికా వస్తున్నారు.



ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూల్కై 7 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలకు ముఖ్య అతిథిగా నటుడు, హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ హాజరవుతున్నారు.

తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు స్వయంగా బాలకృష్ణను మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించిన బాలకృష్ణ, డిసెంబర్ 2022లో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి కోటి రూపాయల విరాళాన్ని తానా ద్వారా అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

**తానా మహాసభలకు సద్గురు జగ్గివాసుదేవ్ రాక**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా నిర్వహించనున్నది. జూలై 7,8,9 తేదీల్లో జరిగే ఈ మహాసభల్లో పాల్గొనేందుకు ఎంతోమంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు షా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ సద్గురు జగ్గి వాసుదేవ్ ను తానా మహాసభలకు రావాల్సిందిగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి ఆహ్వానించారు. ఈ మేరకు వారు ఆహ్వానపత్రికను ఆయనకు అందజేశారు.

సద్గురు జగ్గి వాసుదేవ్ కోయంబత్తూరులో ఆదియోగి విగ్రహ ప్రాంగణలో ఈషా ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయనకు ప్రపంచ దేశాల్లో ఎంతోమంది అభిమానులు ఉన్నారు. ప్రకృతి పరిరక్షణకోసం ఆయన ఎన్నో కార్యక్రమాలను చేస్తున్న సంగతి తెలిసిందే. అమెరికాలో ఆయనకు ఎంతోమంది ఫాలోయర్లు ఉన్న నేపథ్యంలో తానా మహాసభలకు ఆయన రాక మరింత ఆకర్షణీయంగా ఉ ంటుందని భావిస్తున్నారు.

**ఇళయరాగాలతో పరవశించనున్న తానా మహాసభలు**

ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలకు ముఖ్య ఆకర్షణగా ఇళయరాజా నిలవనున్నారు. అమెరికాలోని తెలుగువారు ఎందరో




## ముఖ్య అతిథిగా వెంకయ్యనాయుడు రాక




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూల్యై 7,8,9 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ మహాసభల్లో పాల్గొనేందుకు ఎంతోమంది ప్రముఖులను తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి ఆహ్వానిస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడును కూడా వారు మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. తానాతో ఎంతో అనుబంధం ఉన్న వెంకయ్య నాయుడు పలు తానా కార్యక్రమాల్లో, మహాసభల్లో పాల్గొని ప్రసంగించి ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన తానా కళారాధన కార్యక్రమంలో కూడా వెంకయ్య నాయుడు పాల్గొని తానా సేవలను, తెలుగు భాషకు తానా చేస్తున్న సేవను ప్రశంసించిన సంగతి తెలిసిందే. వెంకయ్య నాయుడు రాక తానా మహాసభలకు మరో ఆకర్షణగా ఉంటుందని చెప్పవచ్చు.

ఆయన అభిమానులు...తెలుగు, తమిళంలో ఎన్నో సినిమాలకు సంగీతాన్ని అందించిన ఇళయరాజా తానా మహాసభల్లో కూడా తన సంగీత కచేరితో మిమ్ములను అలరించనున్నారు. సంగీత ప్రయోగాలకు పేరుగాంచి ఇళయరాజా, తన సింఫనీతో కాన్ఫరెన్స్‌కు వచ్చినవారిని అలరించనున్నారు. తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి ఇళయరాజాను స్వయంగా కలిసి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఇళయరాజా రాకతో కాన్ఫరెన్స్‌లో సంగీతహోరులో ప్రేక్షకులు తడిసి ముద్దవ్వడం ఖాయమని అధ్యక్షుడు అంజయ్య చౌదరిలావు అంటున్నారు.

**తానా మహాసభలకు ధ్యానగురువు దాజీ రాక**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మహాసభల్లో పాల్గొనేందుకు ఎంతోమంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ప్రముఖ ధ్యాన గురువు, ప్రకృతి ప్రేమికుడు దాజీగా పిలిచే కమలేశ్ డి. పటేల్‌ను తానా మహాసభలకు రావాల్సిందిగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, కాన్ఫరెన్స్ కన్వీనర్ రవి పొట్లూరి ఆహ్వానించారు. ధ్యానం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రతను




పెంపొందించుకోవచ్చని చెప్పే దాజీ హైదరాబాద్ కు సమీపంలో నందిగామ మండలంలో సుమారు 1,400 ఎకరాల్లో కన్హా శాంతి వనం పేరుతో ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్ గా పేరుపొందిన ఈ ప్రాంతంలో ఒకేసారి లక్ష మంది కూర్చుని ఏకాంతంగా ధ్యానం చేసే అవకాశం ఉంది. ఇక్కడ 160 దేశాలకు చెందిన సుమారు ఐదువేల మంది అభ్యాసికులు ఉన్నారు. ధ్యాన గురువుగా ఆయన చేస్తున్న సేవలకు ఇప్పటికే అనేక అవార్డులు అందుకున్న ఆయన ఇటీవలనే భారత ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత అవార్డు పద్మభూషణ్ ను కూడా అందుకున్నారు. శ్రీరామచంద్రమిషన్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్‌స్టిట్యూట్, హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వంటి వాటిని కూడా ఆయన ఏర్పాటు చేశారు. ఆయన తానా మహాసభలకు రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**చిత్ర గానంతో పరవశించనున్న తానా మహాసభలు**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7,8,9 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ మహాసభల్లో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి తెలిపారు. సినీ సంగీత విభావరులను కూడా ఏర్పాటు చేశారు. ప్రముఖ నేపథ్య గాయని, దక్షిణ భారత నైటింగేల్‌గా పిలిచే కె.ఎస్. చిత్ర తానా మహాసభలకు రానున్నారు. తమ పాటలతో అందరినీ ఆమె పరవశింపజేయనున్నారు. తెలుగు సినిమాల్లో ఎన్నో హిట్ చిత్రాలకు పాటలను పాడిన చిత్ర రాక సినీ ప్రియులకు ఆనందాన్ని కలిగిస్తున్నడంలో సందేహం లేదు.




# తానాలో 'శ్రీనివాస కళ్యాణం'

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలను ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూల్కె 7,8,9 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ మహాసభల్లో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి తెలిపారు. ఈ మహాసభల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు. జూల్కె 9వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తానా మహాసభల్లో శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. తిరుమల నుంచి వచ్చే పండితులు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో జరిగే ఈ శ్రీనివాస కళ్యాణంలో అందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.















# జూన్ 30 నుండి జూలై 2వ తేది వరకు నాటా మహాసభలు

ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) డల్లాస్ నగరంలో జూన్ 30 నుండి జూలై 2వ తేది వరకు డల్లాస్ లోని కే బైలీ హచిన్సన్ సెంటర్ లో మహాసభలను నిర్వహిస్తోంది. తెలుగు సినీ, రాజకీయ, సాంస్కృతిక కళాకారులతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఈ మహాసభలకు ఆహ్వానించారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రవణ్ కుమార్ తో కన్నుల పండుగైన ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నారు. ఇంకా ప్రముఖ సినీ నృత్య దర్శకురాలు అనీ మాస్టర్ శిక్షణ పర్యవేక్షణలో స్థానిక పిల్లల జానపద, సినీ నృత్య ప్రదర్శనలు అలరించబోతున్నాయి. రామ్ గోపాల్ వర్మ,మెర్లపాక గాంధి, శ్రీనివాస రెడ్డి, ఆలీ, లయ గోర్తి, పూజ ఝువాల్కర్, స్పందన పల్లి, అనసూయ, ఉదయ భాను, రవి, రోషన్, రవళి లాంటి ప్రముఖులతో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం జరుగుతోంది. కన్వెన్షన్ చరిత్రలో మొట్టమొదటిసారిగా మూడు రోజులు ముగ్గురు టాలీవుడ్ అగ్ర సంగీత దర్శకులు దేవిశ్రీ ప్రసాద్, థమన్, అనూప్ రూబెన్స్ తమ బృందాలతో సంగీత విభావరులను నిర్వహిస్తున్నారు. నాటా అద్యక్షుడు డాక్టర్ కొర్సపాటి శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలక్ట్ హరి వేల్కూర్, పూర్వాధ్యక్షుడు డాక్టర్ గోసాల రాఘవ రెడ్డి తదితరులు నాటా మహాసభలు విజయవంతం కావడానికి కృషిచేస్తున్నారు.

# విదేశాల్లో ఘనంగా జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

అమెరికాలోనూ ఇతర దేశాల్లోనూ ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. నార్త్ కెరొలినా రాష్ట్రం, చార్లెట్ నగరంలో నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రావిడెన్స్ పాయింట్ లో ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు సుమారు 250 మంది తెలుగువారు హాజరయ్యారు. ఆ మహానుభావుని 100 సంవత్సరాల వేడుకలలో జీ టీవీ సరిగమప ఛాంపియన్షిప్ విజేత చిన్నారి వాగ్దేవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 28 ని తెలుగు హెరిటేజ్ డే గా సిటీ నుండి ప్రొక్లమేషన్ తీసుకు రావడంలో ప్రముఖ పాత్ర పోషించిన రావు కొమ్మారెడ్డి మరియు చందు గొర్రెపాటి లను తెలుగువారందరూ అభినందించారు. గుణ సుందరి కొమ్మారెడ్డి ఆ ప్రొక్లమేషన్ ని తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చార్లెట్ ఏరియా ప్రతినిధులకు అందజేశారు.

**కాలిఫోర్నియాలో** ఉన్న మిల్పిటాస్‌లోని ఇండియా కమ్యూనిటీ సెంటర్‌లో అత్యంత ఘనంగా ఎన్ టీ ఆర్ శత జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిధిగా శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సల్ జనరల్ ఆఫ్ ఇండియా నాగేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. అతిథులు జస్టిస్ వేణు గోపాల్ , తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి, ఎన్నారై టీడీపి నాయకులు జయరామ్ కోమటి, వెంకట్ కోగంటి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. మిల్ పిటాస్ నగర డిప్యూటీ మేయర్ ఎవెలిన్ చువ మాట్లాడుతూ మే 28వ తేదీని మిల్‌పిటాస్‌లో ఎన్‌టీఆర్ తేదీ గా గుర్తించి ప్రొక్లమేషన్ చేశామని అంటూ, ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. ఈ సర్టిఫికెట్‌ను ఆయన జయరామ్ కోమటి, వెంకట్ కోగంటికి అందించారు.

ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకుని అడవిరాముడు సినిమాను అమెరికా వ్యాప్తంగా 120 నగరాల్లో రీరిలీజ్ చేశారు. ఈ సందర్భంగా న్యూజెర్సీలోని అడవిరాముడు చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ వద్ద రాధాకృష్ణ నల్లమల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**బోస్టన్‌లో** శత వసంతాల సార్వభౌమునికి నిత్య నీరాజనం కార్యక్రమం ఘనంగా జరిగింది. బోళ్ల గారి ప్రోత్సాహంతో,




బోస్టన్ ప్రెసిడెంట్ అంకినీడు చౌదరి రావి, న్యూ హాంప్షైర్ ప్రెసిడెంట్ అనిల్ పొట్లూరి చొరవతో జరిగిన ఈ వేడుకలు అభిమానుల సందడి మధ్య విజయవంతంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా గౌతు శిరీష, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ.. "బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.

**డెట్రాయిట్‌లో** ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయ్ చాపలమడుగు ఈ కార్యక్రమాన్ని



ఎంతో ఉత్సాహంగా నడిపించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ మనుమరాలు సుహాసిని, ప్రముఖ గీత రచయిత జొన్నవిత్తుల, దర్శకుడు వైవీఎస్ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ..కుటుంబ సభ్యులతో ఎన్టీఆర్ ఎంతో సరదాగా గడిపేవారని అన్నారు. తన తండ్రి హరికృష్ణతో చాలాసార్లు తాతగారి దగ్గరికి వెళ్లినట్లు చెప్పారు. తాతగారి స్మృతులు ఇప్పటికీ గుర్తున్నాయని, ఆయన అడుగుజాడల్లో నడుస్తానని చెప్పారు. జొన్నవిత్తుల మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను తాను చాలా దగ్గర నుంచి చూశానని చెప్పారు. తాను అవధానం చేసిన సమయంలో ఓ సందర్భంలో ఎన్టీఆర్ తన దగ్గరకి వచ్చి కొన్ని ప్రశ్నలు ఇచ్చి పూరించమని చెప్పినట్లు గుర్తు చేసుకున్నారు. తెలుగు భాషన్నా.. యాసన్నా.. ఎన్టీఆర్‌కు ప్రాణంతో సమానమని చెప్పారు.

**వాషింగ్టన్ డీసీలో** ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తానా పూర్వాధ్యక్షులు, ఎన్నారై టీడిపి నాయకుడు సతీష్ వేమన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. మహిళలు పసుపుపచ్చ చీరలు ధరించి, ర్యాలీగా తరలివచ్చి హారతులు ఇచ్చారు.

**నెదర్లాండ్స్‌లోని** ది హేగ్ నగరంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా ఘనంగా నిర్వహించారు. మే 21న జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ నగరాల నుండి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు ముందుగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎన్నారై టీడీపి యుకె టీమ్ సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అంబరాన్ని



అంటేలా అన్నగారి శతజయంతి సంబరాలు అన్నగారి జీవిత విశేషాలతో ఆహుతుల్ని ఆకట్టుకున్నాయి..ఈ సందర్భంగా అన్నగారి విగ్రహావిష్కరణ మరియు 100 చదరపు అడుగుల కేక్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. 1000 కి మందికి పైగా హాజరైన కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 8 వరకు ఆహుతుల్ని కట్టిపడేసింది.

**ఐర్లాండ్** దేశంలో నివసిస్తున్న తెలుగు వారి ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తి పతాకం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా.నందమూరి తారకరామారావు శతజయంతి వేడుక వైభవంగా జరిగింది. రాజధాని డబ్లిన్ నగరంలోని సుప్రసిద్ధ ఫీనిక్స్ పార్క్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో ఎక్కడా జరగని రీతిలో వినూత్నంగా ప్రకృతి అందాల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఎన్టీఆర్ తెలుగు జాతికి చేసిన విశిష్ట సేవలు, మధుర స్మృతులు జ్ఞప్తి చేసుకున్నారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఐర్లాండ్ భారత రాయబారికి ఆ వినతి పత్రాన్ని అందించాలని ఏకగ్రీవంగా తీర్మానించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలుగు సాంప్రదాయ రుచులు ఆస్వాదించారు. తెలుగువారు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించారు.

**జర్మనీలో** స్థిరపడ్డా తెలుగువాళ్ళు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జయప్రదంగా నిర్వహించారు. ప్రపంచం ఉండే తెలుగువాళ్ళు అందరూ మినీ మహానాడులు కార్యక్రమాన్ని చాలా సంతోషంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తు ఉంటారు.



అయితే ఈ సంవత్సరం అన్నా ఎన్టీఆర్ శతజయంతి కావడంతో జర్మనీ లో తెలుగు వాళ్ళు ఫ్రాంక్ఫర్ట్ నగరంలో నిర్వహించారు, చాలా రాష్ట్రాలనుండి మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుక ద్వారా ఎన్టీఆర్ గొప్పదనాన్ని అయన తెలుగు వాళ్లకు చేసిన సేవలను. తెలుగు సినిమా ఇండస్ట్రీలో అయన అధిరోహించిన ఉన్నత స్థానాలు, అయన సాధించిన గొప్ప విజయాలు ఆయన శత జయంతి సందర్భంగా ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

**డెలావేర్ రాష్ట్రంలో** ప్రవాస తెలుగువారు తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్తర



అమెరికాలోని 50 నగరాల్లో జరుగుతున్న అన్న ఎన్టీఆర్ శతవసంతాల సంబరాల్లో భాగంగా డెలావేర్ ఎన్నారై టీడీపీ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన సభకి శతాధిక అభిమాన కుటుంబాలు (100 మంది కి పైగా) షడ్రుచుల వంటకాలను తమ స్వహస్తాలతో తయారు చేసుకొచ్చి మరీ సభలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

తెలుగుజాతి కీర్తి కిరీటం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు మారిశెట్టి శివకుమార్ ఆధ్వర్యంలో రియాద్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సౌదీ అరేబియా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వల్లమూడి సారధి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అదే సిద్ధాంతాలను తూచా తప్పకుండా నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఎన్నారై కార్యకర్త కృషి చేయాలని వల్లమూడి సారధి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో బొంతు నాయుడు, గుణశేఖర్, చక్రపాణి, చంద్రబాబు, మహబూబ్ బాషా, నరసింహనాయుడు, అన్ని నియోజకవర్గాలకు చెందిన ఎన్నారై కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

నేల ఈనిందా, ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లు మన శకపురుషుడు, అన్న రామన్న శతజయంతోత్సవాలకి ఆస్ట్రేలియాలోని తెలుగు వారు హాజరయ్యారు.

రామాయణం ఎన్నిసార్లు విన్నా, శ్రీరాముణ్ని ఎన్ని సార్లు స్మరించుకొన్నా తనివి తీరదు అంటారు. అదే విధంగా మన అన్న రాముని చరిత్రని ఎన్నిసార్లు చెప్పుకొన్నా, తారకరాముని ఎంత పొగుడుకొన్నా తృప్తి ఉండదని నిరూపించారు.

ఆస్ట్రేలియాలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించే తెలుగువారిని గుర్తించి ఎన్టీఆర్ అవార్డులతో సత్కరించే తెలుగుదేశం ఆస్ట్రేలియా సంస్థ 2023 సంవత్సరానికి కార్డియో వాస్క్యులర్ వ్యాధి నివారణకు విశేష కృషి చేసిన ప్రముఖ కార్డియాలజిస్ట్ ప్రొఫెసర్ క్లారా చౌ మరియు పబ్లిక్ సర్వీసెస్, జ్యూడిషరీ రంగాలలో అందించిన సేవలకు గాను న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర జ్యూడిషరీ కమిషన్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ. మురళి సాగి గార్లను ఎన్టీఆర్ అవార్డులతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక మెడికల్ క్యాంపులు నిర్వహించిన డాక్టర్ క్లారా చౌ తెలుగింటి కోడలు కూడా. ఈ సందర్భంగా డాక్టర్ క్లారా తనకు ఆంధ్రప్రదేశ్ తో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ అభిమానిని అయిన తాను నేడు ఎన్టీఆర్ అవార్డును అందునా అయన శతజయంతి సందర్భంగా అందుకోవటం తన అదృష్టమని శ్రీ మురళి సాగి పేర్కొన్నారు.

సుమారు ఆరు గంటల పాటు జరిగిన ఈ సంబరం లో 1600 వందల మందికి పైగా పాల్గొన్నారు అందరికి రుచికరమైన భోజనాలు వడ్డించారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ తెలుగుదేశం ఆస్ట్రేలియా తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## లండన్ లో అంగరంగ వైభవంగా శక పురుషుని శత జయంతి వేడుకలు




NRI TDP UK టీమ్ సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అంబరాన్ని అంటేలా అన్నగారి శతజయంతి సంబరాలు అన్నగారి జీవిత విశేషాలతో ఆహుతుల్ని ఆకట్టుకున్నాయి..ఈ సందర్భంగా అన్నగారి విగ్రహావిష్కరణ మరియు 100 చదరపు అడుగుల కేక్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

వినాయక శ్లోకంతో మొదలయిన కార్యక్రమం, అన్నగారితో అనుబంధం ఉండి పెద్దయనతో కలిసి పనిచేసిన లండన్ సీనియర డాక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి అన్నగారితో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలని పంచుకున్నారు...ఒక నటుడిగా మొదలయి తెలుగు జాతి ఇలావేల్పుగా అన్నగారు ఎదిగిన ప్రస్థానంలో తమకు ఎదురైన అనుభూతుల్ని పంచుకున్నారు.. 1000 కి మందికి పైగా హాజరైన కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 8 వరకు ఆహుతుల్ని కట్టిపడేసింది.అన్నగారి జీవిత విశేషాలు,ఆయన సాధించిన విజయాలు, తెలుగు జాతికి అందించిన ఫలాల వివరాలతో కూడిన ప్రెజెంటేషన్ ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకుంది...కార్యక్రమానికి రత్నశ్రీ ఉప్పాల వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అన్నగారి పాటలతో కూడిన %వీవఎశ్రీవఎ% డాన్స్ యువతని ఉర్రూతలూగించింది...తెలుగు సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు నేలని లండన్లో ఆవిష్కరింప చేసినట్లుంది..%మీ=% ఆశయాలు,ఆలోచనల్ని నేటి తరానికి పరిచయం చేస్తూ, ఆయన స్ఫూర్తితో నేటి తరం మరిన్ని విజయాల్ని అందుకునే లా ప్రజల్లో చైతన్యం నింపటం కోసం %చీ=× ఙూ ఖఖ% చేపడుతున్న, చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికని ఈ సందర్భంగా పంచుకున్నారు..ఈ సందర్భంగా అన్నగారి జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఎన్ ఆర్ ఐ టిడిపి యుకె టీమ్ సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అన్నగారి శతజయంతి వేడుకలు, టీడీపీ మినీ మహానాడు వేడుకలు అంబరాన్ని అంటాయి

# ఆకట్టుకున్న శివ మూర్తుల వైభవం



అమెరికాలోని శాన్ హెుసెలో నిర్వహించిన సామవేదం షణ్ముఖశర్మ విరచిత శివపదం సంకీర్తనలు “శివ మూర్తుల వైభవం” ఆకట్టుకున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక, సంస్కృతి, సంప్రదాయాలు నేటి తరాలకు అందించాలనే సంకల్పంతో యూఎస్ఏ సిలికాన్ లోయలో ప్రతి ఏట వేసవి ప్రారంభంలో నిర్వహిస్తున్న ‘శివమూర్తుల వైభవం’ కార్యక్రమం ఈసారి ఆధ్యాంతం భక్తి మార్గంలో రంజింపజేసింది.

వాణి గుండ్లాపల్లి నిర్వహణలో 12 మంది గురువులు కూచిపూడి, భరతనాట్య, మోహినీ ఆట్టం, కథక్, ఒడిసి రీతులన్నీ అలవోకగా మేళవిస్తూ సమ్మోహనపరచాయి. గురువులు: గురు బిదిషా మొహంతీ (ఒడిసీ) గురు నైన శాస్త్రి (భరతనాట్యం) గురు పెండేకంటి సునీత (కూచిపూడి) రాజేష్ చావలి (కూచిపూడి) చందన వేటూరి (కూచిపూడి, భరతనాట్యాలు) గురు భైరవి నెడుంగడి (మోహిని ఆట్టమ్) గురు గణేశ్ వాసుదేవన్ (భరత నాట్యం) అఖిలరావు (భరతనాట్యం) గురు దీపాన్విత సేన్ గుప్త (కథక్) సీమ చక్రబర్తి గురు సుప్రియ సుధాకర్, నూతి ప్రసూన (కూచిపూడి) శిష్యబ్రుందంతో ఒక సరికొత్త సాంప్రదాయంగా రూపొందింది. భారత ప్రభుత్వ కన్సులేట్ జనరల్ (శాన్ ఫ్రాన్సిస్కో) డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మాటల్లో చెప్పాలంటే – “షణ్ముఖ శర్మ గారి గీతాలకు నృత్య రూపం ఇచ్చిన ఈ కళాకారులు ఈ Bay Areaను శివమయం చేశారు. అద్భుతంగా అలరించింది.



# ఆస్ట్రేలియా శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరించిన కవిత

బీఆర్ఎస్ ఎన్నారై ఆస్ట్రేలియా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో కేసీఆర్ కప్ టోర్నమెంట్ నిర్వహించనున్న నేపథ్యంలో ఎంఎల్‌సీ కవిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీఆర్ఎస్‌నుంచి బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తరువాత ఆస్ట్రేలియాలో ఉన్న భారతీయులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం , కేసిఆర్ తెలంగాణాలో చేసిన అభివృద్ధి , కేసిఆర్ భావజాల వ్యాప్తి చేయడానికి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎన్నుకునామని , ఈ టోర్నమెంట్ లో భారత దేశానికి చెందిన 29 రాష్ట్రాల కు చెందిన వారు పాల్గొంటారని, తద్వారా కేసిఆర్ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే అజెండాను ఎన్నారైలందరికీ చేరుతుందని అందుకే బీఆర్ఎస్ ఆస్ట్రేలియా కార్యవర్గం క్రికెట్ కప్ టోర్నమెంట్‌ను ఎంచుకుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని భారతీయులందరికీ తెలియచేసేలా , అలాగే ఉద్యమం నుండి పార్టీకి విశిష్ట కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డిని కవిత అభినందించారు. కేసిఆర్ క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతీ గ్రామానికి స్టేడియం నిర్మించబోతున్నారని, దీని స్ఫూర్తి తోనే మేము క్రికెట్‌ను పార్టీ భావజాల వ్యాప్తికై ఎంచుకున్నామని నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బాబా ఫసియుద్దిన్ ,సేనాపతి రాజు, కల్లెం హరికృష్ణ రెడ్డి, రమేష్ చారీతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

TANA

#Raja4Secretary
#TeamKodali

మానవసేవే మాధవసేవ
ఇదే నేనెరిగిన పరమ సత్యం

సేవ కార్యక్రమాలు

తానా ద్వారా యువత కోసం వినూత్నంగా హైస్కూల్ విధ్యార్థులకు SAT/ACT కోచింగ్, పిల్లలకు మేధస్సు పెంపుదలకు ఉపయోగపడేలా వేలాది మంది పిల్లలకు తానా వేసవి శిక్షణ శిబిరం ద్వారా మ్యాథ్స్, సైన్స్, ఆర్ట్స్, చెస్ వంటి కర్యక్రమాలతో పాటు సి. పి. ఆర్. శిక్షణా శిబిరాలు, మెగా హెల్త్ క్యాంపుల నిర్వహణ సుమారు 2000 మందికి శస్త్ర చికిత్సలు, ఇంకా ఎంతోమందికి వైద్యసేవలు, పాఠశాలలను అభివృద్ధి, రోడ్డు సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు, విద్యాసౌకార్యాలు మెరుగు, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సహాయం అమెరికాలోనూ ఇండియాలోనూ వేలాది మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, పాఠశాల సామాగ్రి పంపిణీ, తానా 5 కె రన్, సంక్రాంతి సంబరాలు, వాలీబాల్ పోటీలు, ఫుడ్ డొనేషన్, తానా చైతన్య స్రవంతిలో మహిళలకు కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, వ్యవసాయదారులకు రైతు రక్షణ కిట్లు, పవర్ స్ప్రేయర్ల పంపిణీ, పాడి పరశ్రమకు వ్యవసాయ ఆధునిక యంత్రాలు, యోగా ధ్యాన శిబిరాలు, స్థానిక ఆహార కేంద్రాలకు విరాళాలు, అష్టావధానం, ఘంటసాల వర్ధంతి వంటి కార్యక్రమాల నిర్వహణ, 200 మంది పోచంపల్లి చేనేత కార్మికులకు ఆసు యంత్రాలు అందించడానికి విరాళాల సేకరణ, కోవిడ్ మహమ్మారి సమయంలో తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది పేద ప్రజలకు భోజనం, నిత్యావసర వస్తువుల పంపిణీ,ఫ్రంట్ లైన్ వర్కర్లకు ఫుడ్ ప్యాకెట్ల పంపిణీ, అనాథ ఆశ్రమాలు, పాఠశలలోని పిల్లల కోసం దుప్పట్లు, నిరుపేద మహిళలకు చీరల పంపిణీ, పోలీసులకు ప్రజలకు హెల్మెట్ల విరాళం, చేనేత కుటుంబాలకు ఆర్థిక చేయూత.



RAJA
KASUKURTHI
201 270 8648

PLEASE
VOTE
FOR ME
TANA SECRETARY
(2023-2025)

నా లక్ష్యాలు

ప్రతిష్ఠాత్మకమైన తానా సంస్థ నిర్వహించే కార్యక్రమాలను తానా సభ్యులు అందరికీ నిబద్ధతతో పారదర్శకంగా తెలుయజేయడం

ఉత్తర ఆమెరికాలో తానా సభ్యులు ఆందరికీ ఎల్ల వేళలా అందుబాటులో వుండి. సభ్యుల అభిప్రాయలను సేకరించి. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను సమన్వయపరచడంలో దోహదపడడం

తానా సంస్థ మూలాలు. విలువలను కాపాడుతూ. సభ్యులు. పూర్వాధ్యక్షులు మరియు ప్రస్తుత నాయకత్వం సలహాలు. సూచనలతో. సంస్థ పనితీరును మరింత మెరుగు పరచడానికి. అందరికీ ఆమోదయోగ్యమైన విధానాలు ప్రణాళికలను రూపొందించడం.

నిర్వహించిన పదవులు

* 2021 - 23 తానా కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్
* 2019 - 21 తానా రీజినల్ కో ఆర్డినేటర్,న్యూజెర్సీ
* 2017 - 19 తానా బ్యాక్‌ప్యాక్ కో చైర్



## సింగపూర్ లో తెలంగాణ అలయ్ బలయ్

తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ (టిసిఎస్ఎస్) ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే ను తెలంగాణ బలగం అలయ్ బలయ్-2023 పేరిట సింగపూర్ పుంగ్గోల్ పార్క్‌లో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిని, ఆటలను భావి తరాలకు అందించడానికి టిసిఎస్ఎస్ సభ్యులు వివిధ రకాల భారతీయ సంప్రదాయ ఆటలైన సంచి దుంకుడు, అష్టాచెమ్మ, పచ్చీస్, కచ్చకాయలు, గోళీలాట, తొక్కుడు బిళ్ళ, చార్ పల్లి, కోకో, చిర్రగోనే మొదలగు ఆటలు ఆడించి బహుమతులు అందించారు. ఈ అలయ్ బలయ్‌లో తెలంగాణ వంటలు అయినటువంటి సర్వపిండి, పచ్చి పులుసు, చల్ల చారు, బాగారా మొదలగు నోరూరించే వంటకాలు అందరికి రుచి చూపించారు. ఈ ఫ్యామిలీ డేలో సుమారు 400 వరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ప్రవాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాల వారు మాట్లాడుతూ టిసిఎస్ఎస్ మొదటి నుండి ఎలాంటి హంగు ఆర్భాటాలు, లాభాపేక్ష లేకుండా చేస్తున్న కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శప్రాయం, అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా శశిధర్ రెడ్డి, సంతోష్ వర్మ మాదారపు, రాధికా రెడ్డి నల్ల, కల్వ లక్ష్మణ్ రాజు, శ్రీకాంత్ కొక్కుల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నాగ భూషణ్ రెడ్డి, రమాదేవి మల్లారెడ్డి, సందీప్. ఎమ్ మరియు ముక్రమ్ మహేష్ తదితరులు తమ ఇంటి రుచులను అందరికీ చూపారు.

టిసిఎస్ఎస్ అధ్యక్షులు గడప రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ బలగం అలయ్ బలయ్ విజయవంతంగా జరుగుటకు సహకరించి ప్రతి ఒక్కరికి, సొసైటీకి సహాయ సహకారాలు అందిస్తున్న సింగపూర్‌లో ఉన్న తెలంగాణ వాసులకు, అందరూ తెలుగు వారికి, స్పాన్సర్స్‌కు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.



## తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా ఆధ్వర్యములో ఘనంగా దశాబ్ది వేడుకలు

సౌతాఫ్రికాలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా (టీఏఎస్ఏ) ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పలు ప్రాంతాల నుంచి తెలంగాణ ప్రజలు వచ్చి సంబరంగా జరుపుకున్నారు. టీఏఎస్ఏ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా తరపున తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా భవిష్యత్‌లో రాష్ట్రావతరణ వేడుకలు నిర్వహిస్తామన్నారు.



## ఆస్ట్రేలియన్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

ఆస్ట్రేలియన్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో (ఏటీఎఫ్) ఆధ్వర్యంలో సిడ్నీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిడ్ని హార్వే లోవే పెవిలియన్ కాజిల్ హిల్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణా కల్చరల్ నైట్ అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పారామాటా మేయర్ సమీర్ పాండే, బ్లాక్ టౌన్ కౌన్సిలర్ లివింగ్ స్టన్ చిటిపల్లి, తెలంగాణ గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌లు హాజరయ్యారు.

తొలుత తెలంగాణ అమరులకు, జయశంకర్ సారు నివాళి అర్పించి తెలంగాణ ఆటా, పాటలతో సభా ప్రాంగణం హోరెత్తింది. సిడ్నీ బతుకమ్మ, దసరా ఫెస్టివల్ ఇనార్పొరేటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ పోస్టర్ ను సురేంద్ర మోహన్ ఆవిష్కరించారు. ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ కడపర్తి మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించాక తొమ్మిదేండ్లలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉన్నదని, బంగారు తెలంగాణ నిర్మాణంలో మనమందరం బాధ్యత వహించాలని కోరారు.



## ఒహాయోలో తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలు

తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలను అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలోని కొలంబస్ నగరంలో బీఆర్ఎస్ -యూఎస్ఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ యూఎస్ఏ అడ్వైజరీ బోర్డు డైరెక్టర్ తన్నీరు మహేష్ నేతృత్వంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ బాల్యమిత్రుడు సిద్దిపేట వాస్తవ్యులు ఉమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమ అమరవీరులకు నివాళులు అర్పించి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తన్నీరు మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన అనతి కాలంలోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారన్నారు. ప్రగతి, విద్య, వైద్యం ఆరోగ్యం, సంక్షేమం, విద్యుత్, వ్యవసాయ, సాగు, త్రాగు నీరు ఇలా ఏ రంగం తీసుకున్నా.. తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉమారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పోరాటయోధుడని, బాల్యం నుండి పట్టుదల ఎకువ, సంకల్పం దార్శనికత, దక్షతకు మారు పేరని గుర్తుచేశారు. ఈ సందర్భంగా. తన చిన్ననాటి తీపి గుర్తులు నెమరువేసుకుని, కేసీఆర్ వ్యూహరచన, రాజకీయ చాతుర్యాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. వేణు పామేర, నరసింహ నాగులవంచ, డేవిడ్ విక్రమ్, సాజిత్ దేశినేని తదితర ఎన్నారైలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భోళాశంకర్... ఆకట్టుకుంటుందా?



మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని కుర్ర హీరోలందరికీ తన చరిష్మా ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. ఇక ఈ సినిమా తర్వాత ఆయన చేస్తున్న దాదాపు అన్ని సినిమాల మీద ఆసక్తి కనిపిస్తోంది. ప్రస్తుతానికి మెగాస్టార్ చిరంజీవి మెహర్ రమేష్ దర్శకత్వంలో ఒక మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ లో నటిస్తున్నారు. ఆ సినిమాకి భోళా శంకర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్టైన్మెంట్స్ మీద భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తమిళంలో అజిత్ కుమార్ నటించిన వేదాళం సినిమాకు ఇది రిమేక్ గా తెరకెక్కుతోంది. సూపర్ హిట్ గా నిలిచిన అజిత్ సినిమాని ఇప్పుడు తెలుగులో భోళా శంకర్ పేరుతో రీమేక్ చేస్తున్నారు. ఆగస్టు 11వ తేదీన ఈ సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ ప్రారంభించింది సినిమా యూనిట్. మరో పక్క సినిమా ప్రొడక్షన్ కూడా చివరి దశలో ఉంది. ప్రస్తుతానికి ఈ సినిమా యూనిట్ చిరంజీవి తమన్నా ఇద్దరి మీద ఒక మంచి మాస్ సాంగ్ షూట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ సాంగ్ లో తమన్నా భాటియాతో పాటు కీర్తి సురేష్ కూడా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సాంగ్ కి శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఇక ఈ పాటకు తమన్నా కీర్తి సురేష్ మెగాస్టార్ చిరంజీవి ముగ్గురు కలిసి కాలు కదపబోతున్నట్లుగా తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా యూనిట్ భోళా మేనియా పేరుతో మొదటి పాట విడుదల చేసింది. స్వర సాగర్ మహతీ అందించిన ఈ పాట మంచి మ్యూజికల్ హిట్టుగా కనిపిస్తోంది. ఈ సినిమాపై భారీ అంచనాలు అయితే నెలకొన్నాయి. నిర్మాతలు ఈ సినిమా బిజినెస్‌ను మొదలు పెట్టేశారు. ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ఏరియాల హక్కుల ను ఫ్యాన్సీ రేటు కు అమ్మినట్లు తాజాగా ఓ న్యూస్ ఫిలిం నగర్‌లో హల్చల్ చేస్తోంది.

## చిరస్థాయిగా నిలిచిపోయిన నాటి హీరో శరత్ బాబు...



తెలుగు, తమిళ్‌లో ప్రముఖ నటుడిగా కొనసాగిన సీనియర్ నటుడు శరత్ బాబు ఇటీవల మరణించారు. ఆయన మరణంతో తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. చెన్నైలోని ఇండస్ట్రియల్ మైదానంలో సోదరుడి చేతుల మీదుగా అంత్యక్రియలు నిర్వహించారు. 1973లో 'రామరాజ్యం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శరత్ బాబుది శ్రీకాకుళం జిల్లా, ఆముదాల వలస. ఆయన అసలు పేరు సత్యం బాబు దీక్షితులు. ఐదు దశాబ్దాల పాటు అనేక పాత్రల్లో 250కి పైగా చిత్రాల్లో నటించి అభిమానులను అలరించారు. ఆయన అంత్యక్రియలు అభిమానులు, సన్నిహితుల సమక్షంలో నేడు చెన్నైలో పూర్తయ్యాయి. అంతకుముందు సూపర్‌స్టార్ రజినీకాంత్, నటుడు సూర్య, రాధిక తదితరులు శరత్ బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కాగా.. ఆయన అంత్యక్రియల ఏర్పాట్లను నటి సుహాసిని దగ్గరుండి చూసుకున్నారు. ఆమె నటించిన మొదటి సినిమాలో ఆయనే హీరో కావడంతో ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.



# మహేష్‌బాబు,త్రివిక్రమ్ కాంబినేషన్‌లో గుంటూరు కారం...ఎలా ఉంటుందో?

సూపర్ స్టార్ మహేష్ బాబు.. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలిసి చేస్తున్న లేటెస్ట్ మూవీకి గుంటూరు కారం అనే టైటిల్ ని ఫిక్స్ చేశారు మేకర్స్. సూపర్ స్టార్ మహేష్ బాబు మాస్ పాత్రలో కనిపించనున్న ఈ మూవీలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రారంభం నాటి నుండి అందరిలో భారీ స్థాయి అంచనాలు క్రియేట్ చేసిన ఈ మూవీ నుండి లెజెండరీ సూపర్ స్టార్ కృష్ణ గారి ఒకప్పటి సూపర్ డూపర్ హిట్ మూవీ మోసగాళ్లకు మోసగాడు రీ-రిలీజ్ సందర్భంగా పలు థియేటర్స్ లో టైటిల్ తో పాటు ఫస్ట్ మాస్ స్ట్రైక్ గ్లింప్స్ టీజర్ ని రిలీజ్ చేసారు. ఇక ఈ మాస్ స్ట్రైక్ లో మహేష్ బాబు లుక్స్, స్టైల్, స్వాగ్‌తో పాటు గ్లింప్స్‌లో విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అయితే మైండ్ బ్లోయింగ్ రేంజ్ లో అదిరిపోయాయి. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న చిత్రమిది. గుంటూరు కారం టైటిల్ ప్రకటనతోనే పక్కా మాస్ కంటెంట్ గల చిత్రమని తేలిపోయింది.

మహేష్ మాస్ ఇమేజ్ ని మించి ఈ చిత్రాన్ని గురూజీ తెరకెక్కిస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా నిలవనున్నది. మహేష్ యాక్షన్ శైలి గురించి చెప్పాల్సిన పనిలేదు. భారీ యాక్షన్ సన్నివేశాల్ని తనదైన శైలిలో ఆవిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి. ప్రతీ యాక్షన్ సన్నివేశానికి ఓ కాన్సెప్ట్ ఉంటుందని అతని గత చిత్రాలే చెబుతాయి. మహేష్ ని ఢీకొట్టే మొనగాడు కోసం కొన్ని నెలలుగా సెర్చ్ చేస్తున్నా? ఇంకా ఎవర్నీ ఫైనల్ చేయలేదు. మాలీవుడ్ స్టార్ పహాద్ ఫాజిల్....కోలీవుడ్ ట్యాలెంట్ విజయ్ సేతుపతి పేర్లు ప్రతి నాయకుడి పాత్రల్లో తెరపైకి వచ్చాయి. ఇద్దరు పోటా పోటీ నటులు. ఎవర్నీ తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. పుష్పతో పహాద్ ఫేమస్ అయితే..అంతకు ముందే ఎంతో ఫేమస్ అయిన నటుడు విజయ్ సేతుపతి. ఈ నేపథ్యంలో వాళ్లిద్దరిలో ఎవర్నీ ఎంపిక చేయాలి? అన్న అంశం దర్శకుడికి సవాల్ గా మారిందని మీడియా కథనాలు వెడెక్కించాయి. అయితే ఇప్పుడా ఇద్దరి స్థానంలో బాలీవుడ్ నటుల్ని దించే ప్లాన్‌లో ఉన్నట్లు కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. ఈనేపథ్యంలో విలన్‌డెసిషన్ పెండింగ్ పడినట్లు తెలుస్తుంది. ఏదీ ఏమైనా మహేష్ బాబు, త్రివిక్రమ్ సినిమాపై అంచనాలు మాత్రం భారీ ఎత్తుగానే ఉన్నాయి. దానికి తగినట్లు ఇది మాస్ సినిమాగా తెలియడంతో మరింతగా అభిమానులు సినిమాకోసం ఎదురుచూస్తున్నారు.




# హైదరాబాద్‌లో మరో మహా ప్రాజెక్టు 'ద ట్రైలైట్'

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ సంస్థలు ఎన్నో ఉన్నప్పటికీ అవి నిర్మిస్తున్న ప్రాజెక్టులు, అందులో ఉన్న సౌకర్యాలు వంటి వాటివే వాటి ప్రత్యేకతలను తెలియజేస్తుంటాయి. దాంతో ప్రత్యేకతలు, ఆకట్టుకునేలా ఉన్న నిర్మాణాలకు సంబంధించిన ప్రాజెక్టులకోసం ఎదురు చూసే కస్టమర్లు చాలామంది ఉంటారు. అలాంటివారిని ఆకట్టుకోవడానికే పి.మంగత్ రాయ్ డెవలపర్స్, డి బ్లూ ఓక్ కన్‌స్ట్రక్షన్స్ వారు ఓ ప్రాజెక్టును చేపట్టారు. అదే ద ట్రైలైట్. హైదరాబాద్‌లోని కోకాపేటలోని గోల్డెన్ మైల్ వద్ద ఈ ప్రాజెక్టు నిర్మితమవుతోంది. తమ ప్రాజెక్టు ద్వారా అద్భుత ప్రపంచాన్ని కళాత్మకంగా చూసేలా నిర్మిస్తున్నట్లు బిల్డర్లు చెబుతున్నారు. మంత్రముగ్ధుల్ని చేసే, అందరినీ ఆకట్టుకునేలా సకల సౌకర్యాలతో ద ట్రైలైట్ కనిపిస్తుందని వారు పేర్కొన్నారు. 4.23 ఎకరాల స్థలంలో మూడు టవర్లలో 462 యూనిట్లు అందుబాటులోకి రానున్నాయి. మూడు టవర్లలో ఒకటి 56 అంతస్తులు ఉండగా.. రెండోది 49, మూడోది 46 అంతస్తుల్లో నిర్మిస్తున్నారు. మీ అవసరాలకు తగిన విధంగా మూడు, నాలుగు, ఐదు బీహెచ్ కే ఫ్లాట్లు లభ్యం కానున్నాయి. ఈ టవర్లు కస్టమర్లకు ప్రపంచ జీవనశ్రేణి అనుభవాలను పరిచయం చేసేలా నిర్మిస్తున్నారు. టవర్ వన్ కెనోపస్.. 56 అంతస్తుల్లో ఉండే ఈ టవర్లో 3,888 చదరపు అడుగులు, 4,777 చదరపు అడుగుల్లో ఫ్లాట్లు ఉంటాయి. అలాగే లిమిటెడ్ ఎడిషన్ లగ్జరీ మార్వెల్స్ 10,111 చదరపు అడుగులు, 11,333 చదరపు అడుగుల్లో ఉంటాయి. రెండో టవర్ వేగా 46 అంతస్తుల్లో ఉంటుంది. ఇందులో అన్నీ 5,777 చదరపు అడుగుల ఫ్లాట్లు నిర్మిస్తున్నారు. 49 అంతస్తుల్లో మూడో టవర్ రీగెల్ నిర్మితమవుతోంది. ఇందులో 2,888 చదరపు అడుగులు, 3,666 చదరపు అడుగుల సైజు హోమ్స్ ఉంటాయి. అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్ తో నిర్మిస్తున్న ట్రైలైట్ ప్రాజెక్టు ఆహా అనిపించక మానదు. సకల సౌకర్యాలతో రూపుదిద్దుకుంటున్న ఈ నిర్మాణంలో ఎన్నో వసతులతో కూడిన క్లబ్ హౌస్ మరో అదనపు ఆకర్షణ. ఆరు అంతస్తుల్లో 51,200 చదరపు అడుగుల్లో ఇది ఏర్పాటుకానుంది. యూరోపియన్ స్టైల్ ఇంటీరియర్ తో పాటు చుట్టూ పచ్చదనంతో అదిరిపోయే రీతిలో నిర్మిస్తున్నారు. మూడు క్లబ్ హౌస్‌లు విభిన్న లెవెల్స్‌లోకనిపిస్తాయి. క్లబ్ హౌస్‌లో కెఫ్టీరియా, 2 బాంక్వెట్ హాల్స్, సెలూన్, స్పా, యోగ, మెడిటేషన్ రూమ్, పార్టీ ఏరియా, గెస్ట్ రూమ్స్, బ్యాడ్మింటన్ కోర్ట్స్, స్క్వాష్ కోర్ట్స్, మల్టీ లెవల్ జిమ్నాజియం వంటివి ఉంటాయి. హోమ్ థియేటర్, బిజినెస్ సెంటర్, జెంటిల్మెన్స్ రూమ్, కేఫ్, లాంజ్, ఇండోర్ గేమ్స్, లైబ్రరీ, కిడ్స్ ఎరినీ, పూల్ టేబుల్, ట్యూషన్ రూమ్స్, టెర్రస్ లాంజ్,

యోగ డెక్, కబనా, జెంటిల్మెన్స్ రూమ్, సిగార్ లాంజ్, బిజినెస్ సెంటర్, మీటింగ్ రూమ్, ఇన్‌ఫార్మల్ వర్క్ స్టేషన్, కిడ్స్ జోన్, ప్రివ్యు థియేటర్ రూమ్, ఇండోర్ గేమ్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలో గ్రౌండ్ నుంచి 6వ అంతస్థు వరకు వైట్ గ్లోవ్స్, 14 నుంచి 16 అంతస్థుల వరకు ఆప్ అండ్ ఎబౌవ్, 47,48 ఫ్లోర్స్‌లో థౌజండ్స్ ఆఫ్ స్టార్స్ ఉంటాయని, 47వ ఫ్లోర్‌లో ఇన్ఫినిటీ పూల్, సెంట్రల్ కోర్ట్ యార్డ్ ఉంటుంది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర వివరాలకోసం కంపెనీ వెబ్ సైట్ ను చూడండి.




Corporate Office:
1st Floor, K.V. Towers,
Jubilee Enclave, Hitech City,
Hyderabad - 500 081, Telangana

Experience Address: Plot 1,
Golden Mile, Kokapet,
Hyderabad - 500 075, Telangana
Phone:63 09 03 03 03
Email: info@thetrilight.com
https://thetrilight.com

NCC Urban
43 years of
Delivering Excellence

# Few flats left for lucky buyers.

All the towers are almost completed.
Getting Ready to move in condition soon.

3380 sft 4 BHK Luxurious flats with all premium facilities at fast developing location.

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

Join with
1300+
happy families
Integrated township with gated community




One last special unit of 5 BHK Duplex, just left for the lucky owner @ Gardenia, Gachibowli

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **93907 82244, 99498 33255, 91001 77728**


LIGHTHOUSE
PROPERTIES
"Your Own Piece of Paradise"
Land for Sale in Acres
MOMINPET-SHANKERPALLE-HYDERABAD-TELANGANA-INDIA
ADJACENT TO MOBILITY VALLEY
Double
Your Money
in 2 years
మీ జ్ఞాపకాలకు మొదటి అడుగు
Office : Raidurgam - LB Nagar - Ameenpur
+91-7799590007, +91-7799590009
WWW.LIGHTHOUSEPROPERTIES.IN